## ఎన్నాళ్ళు చూడాలి?

**పెళ్ళయి నిండా 2-3 నెలలు గడవ కుండానే కొందరికి గర్భం వచ్చేస్తుంది. కొందరికి ఏడాది, రెండేళ్ళు, 4-5 ఏళ్ళు గడిస్తే కాని రాదు. కనుక సంతానం కొరకు ఎంత కాలం ఎదురు చూసేక డాక్టర్ని సంప్రదించాలి?**

జ. దీనికి రూలంటూ ఏమీ లేదు. "ఇంకా గర్భం రాలేదేమిటి?" అనే ఆతృత దంపతుల్లో ఎప్పుడు మొదలైతే అప్పుడే డాక్టర్ని కలవటం మంచిది. అది ఆర్నెల్లు కావచ్చు, ఆరేళ్ళు కావచ్చు.

కాని వైద్యశాస్త్రపరంగా డాక్టర్లు కనీసం ఏడాదన్నా ఆగమని చెప్తారు. "ఒక ఏడాదిపాటు ఎలాంటి అవాంతరాలూ లేకుండా, గర్భనిరోధక విధానాలు పాటించకుండా, రెగ్యులర్‌గా దాంపత్య సంబంధాల్లో పాల్గొన్నప్పటికీ గర్భం రాకపోతే" డాక్టర్ని సంప్రదించడం మంచిదని వైద్యశాస్త్రం చెబుతోంది. గర్భ నిరోధాన్ని పాటించిన వాళ్ళు మరో 4,5 నెలలు అదనంగా ఎదురు చూడవచ్చు.